# లవ్ బర్డ్స్

**A**

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

**మిత్రా**



పురుషుని కోస స్త్రీని, స్త్రీ కోసం
పురుషుణ్ణి ప్రకృతే సృ ంచింది. వారిద్దరినీ
ఆ విధంగా పరస్పరం కలిపి ఉంచే అంద
మైన బంధమే వివాహ ంధం కాబట్టి భార్యా
భర్తలు ఒకరినొకరు ప్రేమించుకోవాలి,
లాలించుకోవాలి, మురిపించుకోవాలి.
మ్యారేజ్ ఈజ్ ఎ గు ఇన్‌స్టిట్యూషన్ టు
లెర్న్ అండ్ ఎంజాయ్ ద లైఫ్. ఆస్వాదించే
మనసే ఉండాలి గానీ ప్రతి క్షణమూ ఆనం
దమే. ప్రతి నిముషమ మధురమే!

★ ★ ★

''అబ్బ, కళ్ళు మం తున్నాయి బాబోయ్!
తొందరగా నీళ్ళుపోయి'' అంటూ గోలపెట్టాడు
ప్రశాంత్. ఆమె చిన్నగా న ''ఎక్కువ మాట్లాడితే
నీళ్ళు కాదు, ఇంకొంచెం కుంకుడురసం పోస్తాను
జాగ్రత్త'' అని అందంగా క
రుతూ నీళ్ల చెంబు అందు
బోయింది.

''ఏదీ ఇలాగేనా...''
బకెట్‌లోంచి కొంచెం నీ
చేత్తో తీసి, ఆమె తలపీ
పోసాడతను. ఆమె ము
బిగించి ''కాదు ఇలా...
అని ఇంకొంచెం కుంకు
రసం అతని తలమీద గు
రించింది.

''ఓసీ పాపాత్మురా
అసలే కళ్ళు మండుతుం
మళ్లీ రసం పోస్తావు
అంటూ ఆపడానికన్న
ఆమె చేయి పట్టుకున్నాడు.

''అయ్యో మహా
భావా! నా స్నానం అయి
యింది. నువ్విలా రసమం
నాకంటిస్తే, మళ్లీ స్నానం చే
ఓపిక నాకు లేదు బాబు
అందామె అతని తలపీ
నీళ్ళు పోస్తూ.

అతడు నాలుక చప్పరిం
''ఇలాంటి ఆపద స
యాల్లో ఆదుకునేందుకే నే
ఉన్నాను డియర్! మ
ఫర్వాలేదు, నీకు స్నానం నే
చేయిస్తాను గదా!'' అన్నా
నాటకీయంగా అభయం ఇ
న్నట్లు చేయిపెట్టి.

''చాల్లే నోరు మూం
సిగ్గులేకపోతే సరి'' అని ముద్దుగా కసిరిందామె.

ప్రశాంత్ గబుక్కున రెండుచేతుల్తో ఆమె ముఖాన్ని పట్టుకుని దగ్గరగా లాక్కోబోయాడు. ఆమె విదిలించుకుని ''చంపేస్తాను పిచ్చిపిచ్చి వేషాలేశా వంటే!'' అంది. అతడు ఆశ్చర్యంగా ముఖం పెట్టి ''అదేంటే, నువ్వేగా నోరు మూయమన్నావు?'' అన్నాడు.

''చాల్లే, తిరుగటు! ఆ వీపు చూడు. సికింద్రాబాద్ స్టేషనంత ఉంది. ఇపుడదంతా తోమాలి కాబోలు'' అంటూ నవ్వింది.

అతడేమీ తక్కువ తినలేదు. ఆమె చెవిదగ్గర నోరు పెట్టి చిన్నగా ఏదో అన్నాడు.

''యూ షటప్!'' అంటూ అతని నెత్తిమీద మొట్టిందామె.

★ ★ ★

స్నానం అయ్యాక లోపలికొచ్చాడతడు. అప్పటికే పూజా సామాగ్రి సిద్ధం చేసి ఉంచిందామె. శుక్రవారం పూజ చేయడం వాళ్లకలవాటు. అతడు ముఖాన బొట్టుపెట్టుకుని దేవుని పటాలకి పూవులు పెట్టడం ప్రారంభించాడు.

ఆమె అతని వైపు చూసి ''దేవుడికి పూవులు భలే ఇష్టంగా పెడతారేం?'' అంది తనూ పెడుతూ. అతడొక క్షణం ఊరుకుని ''దేవుడికే కాదు, నీక్కూడా...'' అని ఏదో అనబోతూంటే ఆమె ఆపేసింది. ''నీతో మాట్లాడాలంటే ఇదే భయం బాబూ! ప్రతి విషయాన్ని నా దగ్గరికే తీసుకొస్తావు'' అంది లోలోపల మాత్రం ఆనందిస్తూ.

''భయమెందుకే భార్యామణీ! నేనేమన్నా

యముణ్ణా?'' అన్నాడతడు పూవు పెడుతూనే.

''యముడివి కాదుగానీ...'' అంటూ అతని ప్రక్కకి వచ్చి, అతని వీపుమీద ప్రేమగా గుద్దుతూ ''...నా బంగారుమొగుడివి'' అంది ముద్దుగా.

''అబ్బో. అలా అనకే. నాకు సిగ్గేస్తోంది!'' అంటూ సిగ్గుపడుతున్నట్లు అభినయించాడు ప్రశాంత్. అతని ఆ అభినయం చూసి, గట్టిగా నవ్వేసింది ఆమె.

ఆమె అలా నవ్వుతూ ఉండగానే పటుక్కున ఆమె బుగ్గమీద ముద్దు పెట్టుకున్నాడు అతడు. ఆమె వెంటనే ''ఇదిగో, ఇలాంటి పనులు చేస్తేనే...'' అంటూ కోపం నటించింది.

అతడు అదేమీ పట్టించుకోనట్టుగా ''నా తప్పేమీ లేదు. ఇంత అందంగా ఉండడం నీదే తప్పు'' అని పటాలకి బొట్లు పెట్టి, అగరబత్తీలు వెలిగించాడు. ఆమె దీపారాధన చేసింది. ఇద్దరూ కలిసి పూజ చేయసాగారు. అది పూర్తయిన తర్వాత నైవేద్యం సిద్ధం చేయసాగిందామె. ఓ ప్రక్క అన్నం, కూర, నెయ్యి పెట్టింది ఇంకో చిన్న పళ్లెంలో పళ్ళు పెడుతోంది.

ప్రశాంత్ ఆమె వంకే చూస్తున్నాడు. లేత పసుపురంగు చీర జాకెట్టు ధరించి ఉందామె. తల ...టుకుని ... జుట్టు లూజ్‌గా జడ అల్లుకుంది. ముఖాన చక్కని బొట్టు, సింపుల్‌గా ఉంది.




''అయ్యా మొగుడు గారూ! నన్ను తర్వాత చూద్దురుగానీ. ముందు నైవేద్యం పెట్టండి'' అందామె అతని ముఖం మీద చిటికేస్తూ. నవ్వుగా కన్నుగీటాడు.

''ఏరేయ్ పాపీ! ఇది పూజరా. ఇప్పుడు అలాంటి వెధవ్వేషాలేస్తే దేవుడు క్షమించడు'' అంది బెదిరిస్తున్నట్లు. అతడు నవ్వేసి నైవేద్యం పెట్టాడు.

పూజ పూర్తయిపోయింది. ఇద్దరూ దణ్ణం పెట్టుకున్నారు.

★ ★ ★

''దేవుణ్ణి ఏం కోరుకున్నావు?'' అందామె ఇవతలికి వస్తూ.

''ఏదీ కోరుకోలేదు గానీ కృతజ్ఞతలు చెప్పుకున్నాను'' అన్నాడు ప్రశాంత్ నవ్వుతూ.

సుధ అనుమానంగా చూస్తూ ''దేనికో?'' అంది.

అతడామె వైపు చాలా ఇష్టంగా చూశాడు. ఆమె భుజాల చుట్టూ చేతులు వేసి, దగ్గరకు తీసుకుని ''బంగారంలాంటి నిన్ను నా భార్యగా చేసినందుకు'' అన్నాడు.

ఆమెకి కొంచెం బాధ అన్పించింది. నిజానికి తనే స్వచ్ఛమైన బంగారం, ఎప్పుడూ కోపగించుకోడు. విసుక్కోడు. తనపట్ల చాలా బాధ్యతగా, ప్రేమగా ఉంటాడు. తనకి ఓ కన్ను సరిగా లేకపోయినా, ఏనాడూ కనీసం ఆ 'ఫీలింగ్'ని కూడా రానీయలేదు. గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నాడు. అలాంటిది తను బంగారం ఎలా అవుతుంది?

ఆమె కొంచెం జీరబోయిన గొంతుతో ''ప్రశాంత్! నాకు అంత అర్హత..'' అని ఏదో అనబోయింది.

అతడామె నోటిమీద చేయి ఉంచి ''అలా ఎప్పుడూ అనకు. అనుకోకు. సుధా! నువ్వంటే నాకు ప్రాణం. అంతే! నేనూ నీకు అంతేనని నాకు తెలుసు. వివాహబంధానికి అర్థమే అది. నువ్వు నాకు అన్ని విషయాల్లో బాగా కో-ఆపరేట్ చేస్తావు. అలా కలిసి మెలిసి జీవితాన్ని ఆనందించడానికీ, ఆస్వాదించడానికే పెళ్ళి. ఇది అర్థం చేసుకోకుండా చాలామంది చిన్న చిన్న విషయాలకి కూడా పెద్దగా పోట్లాడుకుంటూ వుంటారని నా అభిప్రాయం.

సుధా మై స్వీట్! నా ఉద్దేశ్యంలో మ్యారేజ్ ఈజ్ ఎ గుడ్ ఇనిస్టిట్యూషన్ టు లెర్న్ అండ్ ఎంజాయ్ ద లైఫ్. ఐ కెన్ స్పెండ్ మై ఎవ్విరీమినిట్ చీర్‌ఫుల్లీ విత్‌యూ. నాకు అలాంటి ఫీలింగ్‌ని ఇవ్వగలిగావు కాబట్టే నిన్ను 'బంగారం' అంది. మనం కలకాలం ఇలాగే సంతోషంగా ఉండేటట్లు దీవించమనే ఇందాక నేను దేవుణ్ణి కోరుకుంది'' అన్నాడు మనస్ఫూర్తిగా.

సుధ అతన్ని అలా చూస్తూ ఉండిపోయింది. ఏమిటీ మనిషి? ఎ రియల్ జెంటిల్‌మేన్. తన పుణ్యం కొద్దీ దొరికిన ఆణిముత్యం. 'మొగుడి'కి అర్థమై నిలిచే నిజమైన 'మగవాడు'. పేరుకి సార్థకత చేకూర్చే 'ప్రశాంత' మనస్కుడు.

అతడామె వైపు కొంటెగా చూస్తూ ''ఏమిటాలోచిస్తున్నావ్?'' అన్నాడు.

ఏమీలేదన్నట్టుగా తల అడ్డంగా ఊపింది ఆమె.

ఆమె మూడ్ మార్చాలని, అతడామెని దగ్గరకు తీసుకుంటూ ''ఇంతకీ నువ్వంటే నాకు ఎందుకింత ఇష్టమో ఇంకో కారణం చెప్పనా?'' అన్నాడు నవ్వుతూ.

ఆమె కూడా మామూలు మూడ్‌లోకి వచ్చి ''చెప్పండి'' అంది.

ప్రశాంత్ వచ్చే నవ్వుని బలవంతంగా ఆపుకుంటూ ''ఎందుకంటే నీకు రెండు చెవులున్నాయి, రెండు బుగ్గలున్నాయి, రెండు చేతులున్నాయి, రెండు భుజాలున్నాయి, రెండు...''

ఆమె అతని మాటల్ని అక్కడితో వారిస్తూ ''చంపేస్తాను నిన్ను అలా వాగావంటే'' అంది మూతి బిగిస్తూ.

ప్రశాంత్ గట్టిగా నవ్వేసి ''అసలుకారణం ఇంకోటి ఉంది'' అని ఇంకా నవ్వుతూనే ''నువ్వు బాగా కోఆపరేట్ చేస్తావు'' అంటూ నవ్వాడు.

అతడంత పచ్చిగా మాట్లాడుతుంటే కొట్టడానికన్నట్లు చేయెత్తిందామె. ప్రశాంత్ వెంటనే ఆమెని గట్టిగా కౌగలించుకుని, పెదాల మీద ముద్దుపెట్టుకున్నాడు. ఆమె తమకంగా కళ్ళు మూసుకుంది.

రెండు నిముషాల తర్వాత విడివడి, ఏంటే పెద్ద? నా పెళ్ళాం నా ఇష్టం. నేను ఎలాగైనా మాట్లాడతాను. అయినా ఏంటన్నావు. నన్ను చంపుతావా? అది నాకు తెలీదుగానీ ఇప్పుడు నేను నిన్ను చంపేస్తాను చూడు'' అంటూ రెండుచేతుల్తో ఆమెని ఎత్తేసుకుని, బెడ్‌రూం వైపు నడిచాడు ప్రశాంత్.

☆

## ఎదురుచూపు

**'అలిగిన వేళనే చూడాలి...' అన్నట్టుగా అందమైన అమ్మాయిలు అలిగితే ఇంకా అందంగా ఉంటారు. చాలాకాలం గ్యాప్ తరువాత మీడియా ముందు నోరు తెరిచింది హృషితాభట్. చెప్పుకోదగిన హిట్‌లు, ఆఫర్లు లేక మీడియా ముందుకి రావడానికి వెనుకాడిన హృషితా ఇప్పుడు చాలా హేపీగా ముందుకొచ్చింది. ఆమె నటించిన కొత్త చిత్రం 'హాసిలో' గురించి జనం ఏమనుకుంటున్నారో ఆమె తెలుసుకోవాలనుకుంటోందిట. రాంగోపాల్‌వర్మ, తిగ్మాంశు ధులియాల కొత్త చిత్రాల్లో నటించడానికి ఒప్పుకున్న హృషితా మరిన్ని ఛాన్స్‌ల కోసం ఎదురుచూస్తోంది.**